## ప్రపంచ వ్యాప్తంగా ఉన్న బాపు రమణల అభిమానులకు అపురూప కానుక!




రమణగారి రాతకీ
బాపుగారి గీతకీ
అరవయ్యేళ్ళు నిండాయి
వెరశి
"బాపు రమణ" జంటకి
ఇది షష్ఠిపూర్తి మహోత్సవ సంవత్సరం!






సైజు : 1/4 డెమీ
పేజీలు : దాదాపు 400-
ఓ 80 రంగుల్లో!
ఖరీదు : ఓ 'ఫైవ్' తక్కువగా ఐదొందలు!




**ప్రచురణకు ముందే**
**కొనుగోలు పథకం లభ్యం!**

**ఇది**

వాహిని బుక్‌ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

**వారి**
**ప్రతిష్ఠాత్మక ప్రచురణ**

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044

**VAHINI BOOK TRUST**
1-9-286/3, Vidyanagar
Hyderabad - 500 044

## ప్రచురణకు ముందు కొనుగోలు పథకం!

1946 నుంచీ ఈనాటి దాకా అవిరామంగా తెలుగువారిని తమ అపురూప చిత్రకళా – రచనా రీతులతో అలరిస్తున్న సుప్రసిద్ధ జంట *'బాపు రమణ'*.

శ్రీ బాపుగారు వేసిన బొమ్మల కథలన్నింటినీ, ఒక దగ్గిర కూర్చి, కొంచెం అటూ ఇటూగా 400 పేజీలతో (80 పేజీలు రంగుల్లో) 1/4 డెమీ సైజులో, అతి చక్కని బైండింగ్‌తో ప్రచురిస్తున్నాము.

అపురూపమైన ఈ చిత్రకథా సంపుటి ప్రతీ తెలుగింట తప్పనిసరిగా ఉండదగిన పుస్తకమని చెప్పడం అతిశయోక్తి కానే కాదు. పుస్తకం చూసింతర్వాత మీరూ మీ మిత్రులతో ఇలాగే తప్పక అనగలరన్నది మా విశ్వాసం – నమ్మకం!

❋ **దాదాపు 400 పేజీల ఈ 'బొమ్మల కథలు' గ్రంథం ఖరీదు : రు. 495 /- మాత్రమే!**

❋ **15 డిసెంబర్ 2006 లోపల ప్రచురణకు ముందే కొనుగోలు చేసే వారికి కేవలం రు.450/-లకే లభ్యం!**

నగదు / ఎం.ఓ./డి.డి./లోకల్ చెక్ (బయట ఊరి చెక్కులు అంగీకరింపబడవు–Except AT PAR-Multi City Cheques) ద్వారా "Vahini Book Trust" పేరిట "Hyderabad"లో చెల్లింపబడే విధంగా రు.450/–లు పంపిన వారికి 'బొమ్మల కథలు' గ్రంథం, ఖర్చులు భరించి, రిజిష్టర్డు పోస్టు ద్వారా, 15.12.2006 తర్వాత పంపడం జరుగుతుంది. వి.పి.పి. పద్ధతి లేదు.

| |
|---|
| ఎం.ఓ.లు పంపేటప్పుడు స్పష్టంగా మీ చిరునామా, ఫోన్ నెంబర్‌తోసహా, "స్పేస్ ఫర్ కమ్యూనికేషన్" అని ఉన్న చోట రాయడం తప్పని సరి! |

**– 'రచన' శాయి**
(సంచాలకుడు)
ఫోన్ : 040 – 2707 1500

*ముఖ్యసూచన : ఈ 'బొమ్మల కథలు' మీ స్వంతానికే కాకుండా భవిష్యత్తులో మీకు కావలసిన వారికి బహుమతిగా ఇవ్వడానికి కూడా తగినది. అందుకే మరిన్ని కాపీలు కొని భవిష్యత్ తరాల వారికి అపురూప బహుమతిగా అందించి ఆనందం పొందండి! (లేదా) ఇప్పుడే ఎవరికైనా బహుమతిగా పంపాలనుకుంటే, పుస్తకం ఖరీదు పంపుతూ, వారి చిరునామా అందజేస్తే మీ తరఫున మేమే పంపగలము.*

'బాపు రమణ' జంటకి షష్టిపూర్తి మహోత్సవ కానుక ఈ అందాల 'బొమ్మల కథల' హరివిల్లు!

సంపుటి : 6
సంచిక : 9
డిసెంబర్ : 2006

రచన ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : వీరవిక్రమార్కుడు చిత్రకారుడు : కరుణాకర్

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాపీఠం కథ : ఏమైందంటే...?
- ఇంద్రగంటి శ్రీకాంతశర్మ 20

కథాప్రహేళిక కథ : గరగరకీ జై
- గుండు సుబ్రహ్మణ్య దీక్షితులు 34

ఎక్కడ నుండి.... - నిర్మలాదిత్య 55

పిల్లలూ వెళ్ళొస్తా - మాచిరాజు వెంకరత్నం 66

కథాపీఠం కథ : కల్మషం - శారద 79

ఛాయామోహం - ఎస్.ఎం.నండూరి 85

## సీరియల్ రచనలు

వీర విక్రమార్కము (అను)
బొమ్మలు చెప్పిన కథలు - పాలెపు బుచ్చిరాజు... 12
కలలు కాజేయకు... - శ్రీఉదయిని... 49
ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర... 71

## ప్రత్యేక రచన

కథలు వ్రాయడం ఎలా?
- వసుంధర ... 62

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ ... 8
నిర్వహణ : సత్యం మందపాటి
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం -వసుంధర... 11
సాహితీ వైద్యం... -వసుంధర... 32
కథాప్రహేళిక (140) ఫలితాలు ... 38
ముళ్ళకుర్చీలు - ఎలక్ట్రాన్... 42
అమెరికా ఆటవెలది కబుర్లు - నిశాపతి... 65

## విశేష రచనలు

మొట్టమొదటి ప్రపంచ సాహితీ సదస్సు 95
బాపుకి లైఫ్ టైం ఎఛీవ్‌మెంట్ అవార్డు 98

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు





డిసెంబర్, 2006

రచన ఇంటింటి పత్రిక



**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా

**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041

***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్లావఝుల

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

*The Only Magazine Administered by Writers*

డిసెంబర్, జనవరి నెలలకు ఓ ప్రత్యేకత ఉంది. అది హైదరాబాద్, విజయవాడలలో జరిగే పుస్తక మహోత్సవాలు. ఈ ప్రదర్శనల కొనుగోళ్ళలో సాహిత్య సంబంధమైన వాటి అమ్మకాలు ఐదు శాతం కన్నా తక్కువని నిపుణుల అంచనా.

1960 – 80 మధ్య కాలంలో ప్రచురణ కర్తలు రచయితల వెంటపడి వారి పుస్తకాలు ప్రచురించేవారు. ఆ తర్వాత్తర్వాత ఆ వరవడి దాదాపుగా సమసిపోయింది. రచయితలే స్వంతంగా తమ రచనలను వెలువరించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అది మెలమెల్లగా ఊపందుకుంది. అయితే మరి ఈ పుస్తకాల పంపిణీ గురించి మళ్ళీ కొన్ని ప్రముఖ ప్రచురణ సంస్థలను ఆశ్రయించక తప్పని స్థితి. పెట్టుబడి లేకుండా దాదాపు యాభై శాతం లభిస్తుంటే స్వయంగా ఎందుకు చేతులు కాల్చుకోవడం అని ప్రచురణ కర్తలు ఈ పద్ధతినీ బహుధా ప్రోత్సహిస్తూ వస్తున్నారు.

ఇదిలా వుంటే ప్రభుత్వ గ్రంథాలయ కొనుగోళ్ళు కొంతలో కొంత రచయితలకు ఊరటనిస్తున్నాయి – ఓ వందా, రెండు వందల కాపీల దాకా – గత కొన్ని సంవత్సరాలుగా కారణాలు తెలియదుగానీ గత ఏడాది చాలా పుస్తకాల్ని కేవలం ఇరవై ఆరు కాపీలు కొన్నారు. మన రాష్ట్రంలో ఉన్న ఒక్కో గ్రంథాలయానికీ ఒక కాపీ అనుకున్నా ఈ ఇరవై ఆరు ఏ మూలకి? అదే దక్షిణాదిన ఉన్న మిగతా రాష్ట్రాల్లో పరిస్థితి ఎంతో ఆశాజనకంగా ఉంది – భారీ కొనుగోళ్ళతో.

ఒక రచయిత పుస్తకం కనీసం ఐదు వందల కాపీలు గ్రంథాలయాల కోసం కొనుగోలు చేయాలనే నియమం ఉంటే ఆ రచయిత మరో పుస్తకం ప్రచురించుకునే వెసులు బాటు కలుగుతుంది. సంబంధిత వ్యక్తులు ఈ విషయమై సవ్యపంథాలో ఆలోచన చేసి ఆచరించగలిగిన నాడు తెలుగు సాహిత్యం మరికొంచెం బలపడి నిలదొక్కుకుంటుంది. ఆ రోజు కోసం ఎదురు చూద్దాం!

**169**

శాయి

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




'రచన' ప్రారంభించి పదిహేనేళ్ళయి పోయిందంటే ఆశ్చర్యంగా వున్నది. ఎంత వేగంగా గడుస్తున్నాయి రోజులు! విశాఖ పట్నం. డెడ్జింగ్ కార్పొరేషన్‌లో వున్న మంచి ఉద్యోగం వదిలి పత్రిక – అందులోనూ సాహితీ పత్రిక పెట్టటం మంచిది కాదని ఆ రోజుల్లో శాయిని నిరుత్సాహ పరిచిన వారిలోనేనొకడిని! కొన్ని కష్టాలు పడ్డాడు. చివరికి నిలబడ్డాడు. కమర్షియల్ పత్రికలే నిలదొక్కుకోలేకపోతున్న రోజుల్లో.... పదిహేను సుదీర్ఘమైన సంవత్సరాలు...! నాకొకటి అనిపిస్తోంది.....

నీ కోరిక భగవంతుడు వెంటనే విన్నా డూ అంటే....

తనమీద నీ నమ్మకాన్ని పెంచు తున్నా డన్న మాట!

ఆలస్యం చేస్తున్నాడూ అంటే–

నీ మీద నమ్మకం వున్నదన్న మాట.

**యండమూరి వీరేంద్రనాథ్,** కాకినాడ

కదన శర్మగారి 'మొగుడి మేనేజ్ మెంటు' తనదైన శైలిలో వుండి, చదవటా నికి సరదాగా వుంది. ఆంధ్రా యూనివర్సీ టీలో బాటనీ చదివిన శకుంతలకి, శేషగిరికి జరిగిన సంభాషణ, సాధారణ మధ్య తరగతి కుటుంబంలో భార్యాభర్తల మధ్య వుండేదే అని నిరూపించారు.

అమెరికాలక్షేపంగా, చిట్టెన్‌రాజుగారి 'సంకటేకాలేమే బాహర్ జానేకా మార్గ్' చాలా బాగుంది. అమెరికాలో ఎలా పోటీలు పడతారో వివరించారు.

**కె. రమణమ్మ,** విశాఖపట్నం

దీనావళి దివ్వెలతో వెలుగెత్తిన దీపావళి ముఖచిత్రం బాగుంది. పజలింగు పజిల్ హాయిగా ఉండుటలేదు. కార్టూన్లు బాగుంటు న్నాయి. 'అహల్య' ప్రత్యేక రచన బాగుంది. 'ఇంద్రప్రస్థంలో సీమంతం' అంటూ, చేమకూర వెంకట కవి వ్రాసిన పద్యాలు, ఉటంకించడం సబబుగానే ఉంది. 'కార్తీక్' సాంఘిక కథ సామాన్యంగా ఉంది మాంటుక్రిష్టో కార్టునులు బాగున్నాయి. అక్షర స్పష్టత, ముద్రణ తీరు బాగనే ఉంటు న్నాయి. పజిల్ కాగితాలను వేరుచేయడం బాగా కష్టంగా ఉంది. పజిల్స్ రిజెక్ట్స్‌గా అంత వ్యవధియా?

**వాస్తు రామచంద్ర,** నెల్లూరు

ఎలక్ట్రాన్ గారి 'ముళ్లకుర్చీలు' జనవరి, 2006 నుంచి 'రచన'లో ప్రచురిస్తున్నారు. ఎలక్ట్రాన్ గారికి భాషా సౌలభ్యంతో బాటు మేనేజ్‌మెంట్ మీద ఉన్న మంచి పట్టుతో వ్రాసిన ఈ వ్యాసాలు ఆసక్తికరం గానూ, జ్ఞానదాయకంగాను ఉన్నాయి. ఈ వ్యాసాలు మేనేజిర్లలో, ముఖ్యంగా ప్రభుత్వ రంగం సంస్థలో ఉన్న వారికి, మేనేజ్‌మెంట్ కోర్సులు చేసే వారికి కేస్ స్టడీస్‌లా ఎంతో ఉపయుక్తంగానూ, ఒక సమస్యని విశ్లేషించి దానికి పరిష్కారాన్ని కనుగొనే విధానాన్ని తెలిపేవిగా ఉన్నాయి.

ఎలక్ట్రాన్‌గారికి నా అభినందనలు.

**పసుమర్తి కనకరాజు,** హైదరాబాద్

'రచన' 16వ జన్మదిన సంచిక అందింది. బాపుగారి 'భారతరచన' ముఖ చిత్రంతో ఆకర్షణీయంగా ఉంది. ప్రారంభ సంచికను గుర్తుతెచ్చింది. సంచికలోని కథలన్నీ బాగున్నాయి. మొదటి సంచిక నుండీ 'రచన' చదువుతూ ఉన్నాను. అప్పుడే 16 ఏళ్ళు వచ్చాయంటే అదో అనుభూతి. ఒక తపస్సులా, బాధ్యతగా పత్రికను అందిస్తున్న మీకు అభినందనలు! ఈ 'రచన' ప్రస్థానం మరింత విజయవంతంగా సాగా లని ఆకాంక్షిస్తూ...

**తవ్వా ఓబుల్‌రెడ్డి,** కడప

అక్టోబర్ 'రచన' ఆద్యంతమూ ఆనందా లందించింది 'రచన'ను క్రమం తప్పకుండా ప్రచురించాలనే మీ తపన నన్ను ఆకట్టు కుంది. ఆర్థిక పరంగా మీరు పత్రిక వెలువ రించడంలో కాస్తా కూస్తా కాదు బాగా వెనక పడివున్నారని పత్రిక చూసాక నా కర్థమైంది దానికి నేనూ నాలాంటి సాహితీ అభిమా నులు ఏమైనా చేయగమా అని ఆలోచిస్తు న్నాము. ఏరకంగా మేము మీ సహాయ పడగలము పత్రిక ద్వారా తెలియజేస్తే ఆరకంగా చేయడానికి ప్రయత్నిస్తాము. పత్రిక వినూత్నంగా చక్కని కథలతో పలు శీర్షికలతో తయారవడానికి మా వంతు కృషి మేము చేయాలనుకుంటున్నాము. కథల ఎన్నిక ఏమాత్రం బాగులేదు. కొన్ని కథలు చదవాలనిపించడం లేదు. ఏదో రకంగా పత్రిక ప్రచురించాలనే తపననే కనబడు తుంది మీలో....

**కరణం శివానందరావు,** కర్నూల్

'చంద్ర' మీద శ్రీకాలనాథభట్టవారి లేఖ అక్టోబరు సంచికలో బాధకలిగించింది. ప్రముఖ చిత్రకారునిగా 'రచన'కు 'చంద్ర' అందించిన సహకారం – ఏ పాఠకుడూ మరువలేనిది. ఆర్థిక పరంగా ఒడుదుడు కుల్లో ఉన్న పత్రికను ఆదుకున్న సేమ్యస్యం ఆయనది. ఆ సంచికంతా 'చంద్ర'కోనూలు పోగు మాత్రమేనని మేమెరుగుదుము. 'రచన' సంస్కారం అభినందించదగినది. మిగతా అన్ని పత్రికల్లో మొక్కుబడిగా ఒక పేజీ రాసి మేమూ రాసామనిపించుకుని 'దులిపేసు' కోని విజ్ఞతను మేం అభినంది స్తున్నాను.

అప్పుడప్పుడు సహృదయులైనవారిని ఇలా సత్కారించడం మనల్ను మనం గౌరవించుకోవడమేనని నా ప్రగాఢ విశ్వాసం. 'శాస్త్రి'గారి మనసు మంచిదే పలుకు కొంచెం 'ములుకు'లా తగులు తున్నది – అంతే – ఒకవేళ వారు ఖర్చు చేసిన మూల్యానికి 'ఆ సంచిక' సరిపోలేదను కుంటే మిగతా పాఠకులందరి తరపునా వారిని మన్నించవలసినదిగా కోరుతు

మీరు 'రచన'ను నిలబెట్టడానికి పడుతున్న శ్రమా ఇలాంటి లేఖలు కూడా ప్రచురించే ఔదార్యానికి కృతజ్ఞతలు...

**రావెల పురుషోత్తమరావు,**
గుంటూరు

అక్టోబరు 2006 సంచికలో ప్రచురిత మయిన కాశీనాధభట్ట వీరభద్ర శాస్త్రిగారి లేఖను, దానికి మీరిచ్చిన వివరణను చదివాను. శాస్త్రిగారు వ్రాసిన విషయాలే సమంజసంగా తోస్తున్నాయి. సంపాదకీయం చదివితే, నాకు అర్థమయింది, శ్రీచంద్రగారికి మీకు గల చిరకాల స్నేహానుబంధం, పరస్పర ప్రేమాభిమానాలు శ్రీ చంద్రగారు మీకు, మీ పత్రికకు అందించిన సహాయ సహకారాలే దీనికి దోహదంగా కనిపిస్తాయి. దానికి కొంతవరకైనా ఋణం తీర్చుకోవాలనే మీ కోరిక అంతర్లీనంగా వ్యక్తమవుతోంది. అది సమంజసమే.

ఇక పోతే, పత్రికను మామూలుగానే ప్రచురించి యీ 45 పేజీలను ప్రత్యేక అనుబంధంగా ప్రచురించి సెప్టెంబరు సంచికతోపాటు ఉచితంగా పంపిణీ చేసి ఉంటే సమంజసంగా ఉండేదేమో!

**బి.వీరాంజనేయులు,** హైదరాబాద్

'రచన' సెప్టెబంర్ సంచికలో ప్రతిభాశాలి చంద్రగారి గురించి క్షుణ్ణంగా తెలియజేశారు. వారి చిత్రాలు ఎంతో చక్కగా ఉంటాయి. వారి గురించి వ్యాసాలు, కవితలు ఎంతో బావున్నాయి.

'రచన'లో ఎక్కువ భాగం వారి గురించి వ్రాయడం ఎంతో సంతోసాన్ని కలిగించింది. 'చంద్రోత్సవం' వసుంధర గారి కవితాలంకారం ఆనందాన్ని అందించింది.

చంద్రగారు 60 ఏళ్ళు పూర్తి చేసికొన్న సందర్భంలో వారికి – మా అభినందనలు. వారి చిత్రాలతో ఇంకా ఇంకా ఆనందాన్ని కలుగజేస్తూ నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నాను. 'రచన' ద్వారా వారికి 60 ఏళ్ళ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసుకోంటున్నాను.

'రచన' అభిమాని.

**ఎ.లక్ష్మి,** థానే (మహారాష్ట్రా)

'రచన' సెప్టెంబర్ సంచికను చల్లని 'చంద్ర' వెన్నెలతో నింపి పాఠకులకు అపురూప కానుకగా ఇచ్చిన శాయిగారికి అభినందనలు 'చంద్ర' కార్టూన్లు, రచనలు, జీవిత పథం. అన్నీ తృప్తినిచ్చాయి. ప్రత్యేక సంచికగా పదిల పరుచుకోదగినది.

రమణిగారి 'శిక్ష' కథాంశం, ముగింపు గొప్పగా వున్నాయి. కథానాయక వీణ ఆత్మస్థయిర్యం, నిగ్రహం ప్రతి స్త్రీ పెంపొందించుకుంటే ఆత్మహత్య దిశగా స్త్రీలు నెట్టబడరనేది సత్యం.

**ఆర్. ఇంద్రావతి,** విజయవాడ

షష్ఠిపూర్తి సందర్భంగా ప్రముఖ చిత్రకారుడు శ్రీ చంద్రకు అభినందనలు తెలుపుతూ, సెప్టెంబరు సంచికలో అగ్రభాగాన్ని ఆయనకు కేటాయించారని శ్రీ కాలనాధభట్ట వీరభద్రశాస్త్రిగారు అక్టోబరు 2006 సంచికలో చేసిన విమర్శలో సహేతుకమైన విషయం కొంతమాత్రమే.

విషయాన్ని అక్కడికే పరిమితం చేయక, వ్యక్తిగతదూషణలకు దిగటం ఆక్షేపణీయం. ముఖ్యంగా '..అదేమిటో ఈమధ్య చాలా సంవత్సరాలుగా వ్యక్తిగత ప్రచారాలు ఎక్కువయ్యాయి. సభలు జరుపుకోవడం, బిరుదులు, సన్మానాలు.. వీటిని చేయించే సంస్థలు ఇవి ఎక్కువయ్యాయి.' అనటం బహుముఖప్రజ్ఞాశాలి అయిన శ్రీ చంద్రను, 'రచనా సంపాదకులైన శ్రీశాయిని అవమానపరచటమే.

డబ్బులు ఇచ్చిపుచ్చుకొని సన్మానాలు చేయించుకునేవారే అయిఉంటే, ఈపాటికే పద్మ, తదితర అవార్డులలో శ్రీ చంద్ర మునిగితేలేవారే. రచన నిర్వహణ కోసం ఆపసోపాలు పడే అవసరమూ శ్రీశాయికి ఉండేది కాదు.

ఆ లెఖ్ఖన మొన్నామధ్య కృష్ణాజిల్లా రచయితల సంఘం మీకు చేసిన సన్మానం ఈ కోవలోకే వస్తుందా అని ప్రశ్నిస్తే శాస్త్రిగారికి ఎలా ఉంటుంది?

కించపరచాలనే ఉద్దేశ్యం కాదంటూనే, రచన శాశ్వతనిధికి సహాయం అందించానని చెప్పుకోవటంలోని అంతరార్థం ఏమై ఉంటుంది?

'..లబ్ధప్రతిష్ఠులైన తెలుగు రచయిత (తృ) లలో ఎంతమందో షష్టిపూర్తి చేసుకున్నవారు వున్నారు. మీరు ఇంతవరకు అట్టివారిలో ఎవరిగురించైనా ఇదివరలో ప్రచురించారా? ప్రచురించినా ఇన్ని పేజీలు కేటాయించారా? మీరు పత్రికను వుచితంగా అందరికీ పంచిపెట్టితే అది మీ ఇష్టం. కాని, 20 రూపాయలు పెట్టి మాచే కొనిపించి మరీ చదివిస్తే ఎల్లాగు?' అన్నారు ఆయన.

ఇదివరలో చేయకపోయినా, కనీసం ఇప్పుడు చేసినందుకు అభినందించక, వ్యక్తిగత విమర్శకు పూనుకోవటం ఎంత దారుణం!!

అసలు ఇటువంటి ఉత్తరాన్ని ప్రచురించటం సంపాదకుల సహృదయతను చాటుతుందేమో కానీ, మాలాంటి పాఠకులకు కంపరమెత్తుతుంది.

అటువంటి ఉత్తరాన్ని ప్రచురించిన వివేచనతోనే, ఈ ఉత్తరాన్ని ప్రచురించమని సంపాదకులకు మనవి.

భవదీయుడు

కె. విశ్వ విజయవాడ

# పాత 'రచన'లు పొందే విధానం

చాలాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | | వెల | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 (2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా) | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిస్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
**12 సంచికలకు**
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు**
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :*** **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :..................................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ..............................................................

..........................................................................................

..........................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount
Rs..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

143

1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044

Your e-mail ID :
..................................................................

కథాపీఠం

# ఏమైందంటే....

> ఆలోచనకు అవగాహన తోడైతే మనిషికి అనుభూతి, అనుభవం తప్పు కాలేవు- అవి సంప్రదాయబద్ధం కాకపోయినా -
>
> \- వసుంధర

ఇనుమును బంగారంగా మార్చగల విద్య వుందంటే మీరు నమ్మరు.

నేనూ నమ్మను.

క్రోధాన్ని ప్రేమగా పరిణమింపజేసే విద్య వుందంటే కూడా మీరు నమ్మరు.

నేను నమ్ముతాను.

ఈ సత్యాన్ని శ్యామలారాణితో పరిచయం తరువాత తెలుసుకున్నాను. కాదు; అబద్ధం - విశ్వం ద్వారా, నేనే ముందు గ్రహించానని శ్యామలారాణి అంటుంది.

కమలిని, శ్యామలారాణితో ఈ ఒక్క విషయంలో ఏకీభవిస్తుంది.

శ్యామల చెప్పిందే నిజం. విశ్వం తనకి ఒక చోట కలిగిన క్రోధాన్ని, శ్యామల మీద ప్రేమగా పరిణమింపజేయాలని చూసిన "సంస్కార హీను" డంటాడు కమలాకర రావు.

ఇది తేలికగా నవ్వుకునే విషయం కాదు. నిజానికి ఏమైందంటే......

## విశ్వం చెప్పిన కథ

టి.వి. ఛానెల్‌లో ఉద్యోగమంటే, బయట వాళ్లందరికీ వల్లమాలిన మోజు కావచ్చునేమో కాని నాకు మాత్రం శిక్షగా వుంది. ఈ శిక్ష చిత్రమైంది. ఛానెల్ ప్రత్యేకంగా ప్రసారం చేసే కార్యక్రమాల యాంకర్ల కోసం స్క్రిప్టులు రాయాలి. ఇంకా అవసరమైన స్కిట్స్ రాయాలి. అవసరం కొద్దీ అడ్డం పడి, సీరియల్ ఎపిసోడ్స్ రాయాలి.

ఇవి మా మేనేజింగ్ డైరెక్టరు నాకు అప్పగించిన పనులు.

ప్రొడ్యూసరు నిన్ననే చెప్పాడు. ఇవాళ సాయంకాలం నాలుగ్గంటలకి షూటింగు.

పరుగు పరుగున స్క్రిప్టు రాస్తున్నాను.

ఇంకొక్క పేజీ....

టేబిల్ ముందు అలికిడైతే తలెత్తాను. ఎదుట చిరునవ్వుతో శ్యామలారాణి.

"ఒక్క అరగంట.... ఏమైనా పని వుందా?" అన్నాను అర్థోక్తిగా....

"మరేం లేదు. నా కొక్క నిముషం చాలు. వారం రోజులు కనపడలేదు, ఎక్కడికి వెళ్లారు?'' - ముఖంలో ప్రశాంతత, పెదవులపై చిరునవ్వు.

నా కొక్కసారిగా చిర్రెత్తుకొచ్చింది.

"ఏం? నాకు మీ అనుమతి కావాలా?" అన్నాను, రాస్తున్న పెన్ను పక్కన పెట్టి.

"కావాలి. తప్పకుండా కావాలి. మీరు కనపడకుండా ఈ ఆఫీసులో నేనుండను. నేనూ వేరే పనిమీద వెళ్లేదాన్ని."

చిరునవ్వు చెదరకుండా అంది.

"అదేం మాట?...." అన్నాను ఆ క్షణంలో ఇంకేమనాలో తోచక.

"అదే మాట ! అర్థమైంది కదా! ఇక మీదట నాకు చెప్పాలి".... అంటూ టేబిల్ మీది పిన్‌కుషన్‌లోంచి ఒక గుండు సూది లాగి, –

"ఇదేవిటి"? – అంది.

"కనిపిస్తూంది" – అన్నాను పొగరుగా.

ఆ సూదితో– మోచెయ్యి ముందుకు జాపి– చరచర గీసేసుకుంది. రక్తం చరచర చిమ్ముకుంటూ వచ్చింది.

నాకు కళ్లు తిరిగిపోయాయి. భయపడిపోయాను. లేచి నిలబడి చేతిరూమాలుతో అద్దబోయాను. చెయ్యి వెనక్కు తీసుకుంది.

"మాట తప్పితే ఇంతకంటే ఘోరాలు జరుగుతాయి"– చరచర నా గది దాటి వెళ్లిపోయింది.

అదే మొదలు శ్యామలారాణిని నేను ప్రేమించడానికి.

ఆమెకు పెళ్లైంది. నాకు పెళ్లైంది.

ఆమెకు బంగారం లాంటి భర్తవున్నాడు.

నాకు ప్లాటినమ్ మాదిరి భార్య వుంది.

అయినా మా ప్రణయానికి తెరలేచింది.

శ్యామలారాణి, మా టి.వి. ఛానెల్ స్టాఫ్ యాంకర్. అభినయం మీద అభినివేశం, నృత్యకళతో పరిచయం, రచన మీద ఆసక్తి కలగలిసి– ఆమెకు చాలా ప్రచారం సాధించిపెడతాయని, ఈ ఉద్యోగంలో చేరింది. వివాహిత కావడం వల్ల, మరికొన్ని ప్రతిబంధ

ఇంద్రగంటి శ్రీకాంతశర్మ

(మిగతా భాగం పత్రికలో చదవండి)

## విదేశీ చందాదారులకు విన్నపం

విదేశాల్లో ఉన్న 'రచన' చందాదారులు తమ e-mail ID ని తెలియజేయవలసిందిగా పేరుపేరునా కోరుతున్నాము. చందా కాలపరిమితి పూర్తయిన వివరం తెలియజేయడానికి గానీ, పంపిన చెక్కులు అందినట్లు తెలియజెప్పడానికి కానీ వీలుగా ఈ విన్నపం!

RACHANA e-mail : **talpasai@rachana.net; rachanapatrika@hotmail.com; rachanapatrika@yahoo.com**

## రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనే పాఠకులకు ప్రత్యేక విన్నపం

ఆ మధ్య రైల్వే బడ్జెట్ సందర్భంగా కేంద్ర రైల్వే శాఖమంత్రిగారు రైల్వేస్టేషన్స్‌లో ఉన్న బుక్‌స్టాల్స్‌ను స్థానిక సంస్థలకో, స్థానిక నిరుద్యోగులకో అప్పజెప్తామన్నట్లు వార్తలు వచ్చేయి. ఇదే జరిగినప్పుడు ఇప్పటిలా రైల్వేస్టాల్స్‌లో 'రచన' కాపీలు లభ్యమవడం అనుమానమే! ఆ కారణంగా రైల్వే బుక్‌స్టాల్స్‌లో 'రచన' కొనుక్కునే పాఠకులు చందాదారులుగా చేరడం అనివార్యం అని గమనించవలసిందిగా కోరుతున్నాము.

## మనియార్డరు ద్వారా చందా పొడిగించే చందాదారులకు విన్నపం

ఇటీవల చాలా సందర్భాలలో ఎం.ఓ. ఫారమ్ మీద మాకు పోస్ట్‌మాన్ అందించే భాగంలో పంపినవారి చిరునామా లేకపోవడం వల్ల ఇబ్బంది కలుగుతోంది. మళ్ళీ ఆ ఎం.ఓ. పంపిన వారు ఉత్తరం రాస్తే గానీ అది ఎవరు పంపారో అర్థం కాని పరిస్థితి ఎదురవుతోంది. ఆ కారణంగా ఎం.ఓ. పంపేవారు తప్పనిసరిగా "Space for communication" అని ఉన్న భాగంలో తమ పూర్తి చిరునామా వ్రాయవలసిందిగా కోరుతున్నాము.

## రచన శాశ్వత నిధి

**ఈ** ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

# కథల కవితల పోటీలు

ఇదివరలో లాగానే మరోసారి
కథల, కవితల పోటీలు నిర్వహిస్తున్నాము.

మామూలుగా ఉండే నిబంధనలన్నీ
ఈ పోటీలకి వర్తిసాయి.

ఆకర్షణీయమైన బహుమతులు!

**పూర్తి వివరాలు వచ్చే సంచికలో...**

**ముగింపు తేది : 25-02-2007**
ఫలితాల ప్రకటన : 2007 ఏప్రిల్ 'రచన'లో!

కథకులూ, కవితాలంకారికులూ
తమ ఉత్తమ రచనలతో
ఈ పోటీలని దిగ్విజయం చేయగలరని ఆశిస్తున్నాం!

– సంపాదకుడు

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | అమెరికా బేతాళుడి కథలు *(రెండవ ముద్రణ)* | సత్యం మందపాటి | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 2. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | . . . | రు. 72-00 | రు. 60-00 |
| 3. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 4. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 5. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 6. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | . . . | రు. 54-00 | రు. 45-00 |
| 7. | కథామహల్ - (1999) | 37 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 8. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 9. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 10. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 11. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | . . . | రు. 75-00 | రు. 60-00 |
| 12. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | . . . | రు. 116-00 | రు. 95-00 |
| 13. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 14. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 15. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 16. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 17. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 18. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | . . . | రు. 45-00 | రు. 35-00 |
| 19. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 20. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 21. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 22. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 23. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 24. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 25. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 26. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | . . . | రు. 60-00 | రు. 50-00 |
| 27. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 28. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 29. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్ | . . . | రు. 30-00 | రు. 25-00 |
| 30. | ఇరాక్ డైరీ | కవనశర్మ | . . . | రు. 40-00 | రు. 30-00 |
| 31. | శ్రీరాముని దయచేతను.. *(నవల)* | వసుంధర | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 32. | కథావాహిని - 2004 | 34 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 33. | పసిడి మనసులు | జి. జానకీశాస్త్రి | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 34. | వెన్నెల కురిసిన రాత్రి | అక్కినపల్లి సుబ్బారావు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 35. | కథ కంచికి.... | ఎం.ఎస్. ప్రకాశరావు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 36. | కలకాలం నిలిచేది | తటవర్తి రామచంద్రరావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 37. | కథావాహిని - 2005 | 30 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 38. | అర్ధానుస్వారం | ఎస్. తారక రామారావు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 39. | 'రచన' అనువాద కథలు | 30 మంది రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 40. | 'రచన' అనువాద నవలలు | ముగ్గురు రచయితలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 41. | సాలెగూడు www.utopia.com *(నవల)* | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 42. | రమణీయం | అనామకుడు | . . . | రు. 50-00 | రు. 40-00 |
| 43. | కథావాహిని - 2006 | 27 మంది రచయితలు | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 44. | కథాప్రహేళిక కథలు | వివిన మూర్తి | . . . | రు. 100-00 | రు. 80-00 |
| 45. | బంధం | ఆర్నాద్ కథలు | . . . | రు. 150-00 | రు. 130-00 |
| 46. | ఔనా...! | డా॥ చిత్తర్వు మధు | . . . | రు. 80-00 | రు. 70-00 |
| 47. | అమెరికామెడీ కథలు | వంగూరి చిట్టెన్ రాజు | . . . | రు. 100-00 | రు. 80-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. V.P.P. పద్ధతి లేదు. DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# కల్మషం

కథాపీఠం

## శారద

*ప్రస్తుతం సమాజ ప్రగతిని శాసిస్తున్నవారు - గతంలో అవివేకం సృష్టించిన సంప్రదాయాల్ని అనుసరించడమే వివేకమనుకుంటున్నారు-*

*- వసుంధర*

"ఏకలవ్యుని కథలో మీరంతా నేర్చుకున్న నీతి ఏమిటి?" అడిగాడు రాం క్లాసు ఆఖర్న. పిల్లలంతా ఆలోచనలో పడ్డారు. వాళ్లని అయిదు నిమిషాలు ఆలోచించనిచ్చాడు. ఇంతలో ఒక చేయి పైకి లేచింది. చెప్పమన్నట్టు చూసాడు.

"పెద్ద కులం వాళ్లకు చిన్న కులాల వాళ్ల విద్యలు నేర్చుకోవటం ఇష్టం వుండదు"

ఎవరో చెంప మీద ఛెళ్ళున చరిచినట్టు ఉలిక్కిపడ్డాడు. మన దేశం వదిలి ఇంత దూరం వచ్చినా మన మనసులకి పట్టిన కులాల మురికి పోలేదా? ఇంత చిన్న పిల్లాడికి కులాన్ని గురించి బోధించిన వాళ్ళెవరు?

"వాట్ ఈజ్ కులం?" క్లాసులోంచి గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఈ చర్చని పెరగనీయొద్దనుకుని, "యూ ఆర్ రాంగ్. ఆ కథలో మీరు నేర్చుకోవలసినది ఏకాగ్రత, కార్యదీక్ష, గురుభక్తీ. కులం అనేది చాలా ఔట్‌డేటెడ్ ఆలోచన. ఇప్పుడు ఇండియాలో కూడా కులాల నెవ్వరూ పట్టించుకోరు" అన్నాడు. తనకే నమ్మకంలేని విషయాన్ని పిల్లలకి బోధించటం కష్టమే.

టైం అయిపోవటంతో, "సీ యూ నెక్స్ట్ వీక్, రాం" అంటూ పిల్లలంతా బిలబిలా వెళ్ళిపోయారు.

ఆదివారాలు పిల్లలని కూర్చోపెట్టి తెలుగు మాట్లాడటం, వ్రాయటం లాటివి నేర్పిస్తూ వుంటారు ఒక నలుగురు కలిసి. తన వంతు వచ్చినప్పుడల్లా తనకి నచ్చినవీ, పిల్లలకు స్ఫూర్తినిచ్చే కథలు చదివించి, వాటిని గురించి చర్చిస్తూ వుంటాడు. కార్ డ్రైవ్ చేస్తూ ఆలోచనలో పడ్డాడు రాం.

మనం ఎప్పటికీ కులాన్ని మరచిపోమా? అసలు మనం మరిచిపోతామన్నా పరాయి వాళ్లు మరవనిస్తారా? ఆ మధ్య ప్రెసిడెంట్ నారాయణన్ గురించి స్థానిక న్యూస్ పేపర్లో వ్రాస్తూ ఆయన కులాన్ని గురించి ప్రస్తావించారు. చాలా ఆశ్చర్యపోయాడాయన కులం గురించి వీళ్లకెందుకా అని. తను శాకాహారినని చెప్పగానే, తన చుట్టూ వుండే శ్వేత జాతీయులు వెంటనే, "ఆర్ యూ ఎ బ్రామిన్?" అని తప్పకుండా అడుగుతారు. తన కులానికీ, తన ఆహారపుటలవాట్లకీ ఏమీ సంబంధం లేదనీ, తను శాకాహారి కావటానికి కారణం కేవలం తన వ్యక్తిగత నమ్మకాలేననీ చాలా ఓపిగ్గా వివరిస్తాడు తను. మన కంటే మన దేశంలో వుండే కులాల కుళ్ళు గురించి వీళ్లకే ఎక్కువ ఇంట్రస్టు అనిపిస్తుంది.

"సరేలే ! ఈ మాటలన్నీ ఇప్పుడే అంటావు, రేపు నీ కుతురు పెళ్ళప్పుడు నీ ఆలోచన ఎలా వుంటుందో చూద్దాం"– ఈ మాటలన్నది అతని అంతరాత్మ.

"అబ్బా ! నీ నసుగుడు మళ్ళీ మొదలయిందా? అయినా ఇంకా పిల్లల పెళ్ళి విషయంలో మనకేదయినా రోల్ వుంటుందనుకుంటున్నావేమో, అలాంటి ఆశలేం పెట్టుకోకు. అదంతా వాళ్ళ ఇష్టమే. మనదేం లేదు."

"విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నావ్. వాదనల్లో అది చాలా పాత ట్రిక్కు."

"అంటే?"

"నీ కూతురు అన్నిరకాలా తనకి తగిన వాణ్ణీ, యోగ్యుడయిన కుర్రవాణ్ణీ ఎన్నుకుందనుకో. అతను ఏ కులం వాడయినా ఒకేలాగ సంతోషిస్తావా?"

"అంటే మరి...." నీళ్లు నమిలాడు.

"మరదే నేనూ చెప్పేది."

ఎప్పుడూ అతని అంతరాత్మదే ఆఖరి మాట. ప్రతీసారి అతనే ఓడిపోతూ వుంటాడు.

★ ★ ★

"రాం చాలా మంచివాడు"– ఇది అతని స్నేహితులూ, బంధువులూ మనస్ఫూర్తిగా అనే మాట. నోటికొచ్చినట్టు మాట్లాడక పోవటం, ఎవరికేదయినా అవసరమయితే సహాయం చేసి, వెంటనే దానిని గురించి మరచిపోవటం, తన పిల్లల గురించీ, తన గురించీ గొప్పలు చెప్పుకోకపోవటం లాంటి అరుదైన లక్షణాలు వుండటం వల్ల అతను స్నేహితులకు అత్యంత ప్రీతిపాత్రుడు. అతనూ ఆ ఇమేజిని అలాగే మెయింటైన్ చేస్తాడు. నిజానికి అతని మంచితనానికీ, ఆ పాప్యులారిటీకీ అభినందించాల్సింది అతని అంతరాత్మని. ఎవరి అభిప్రాయాన్నీ లెక్క చేయకుండా ముక్కు సూటిగా పోయే అతను తన అంతరాత్మకి బానిస. ఒక చిన్న అబద్ధం ఆడినా, తప్పుగా మాట్లాడానా ఆ అంతరాత్మ అతన్ని పెట్టే బాధ వర్ణనాతీతం. టీచరు కొంటె కుర్రాణ్ణి బెత్తంతో అదుపులో పెట్టినట్టు సూటిపోటి మాటలతో అతన్ని

(మిగతా భాగం పత్రికలో చదవండి)

# బాల
(1945-1959)
విహంగ వీక్షణ సంపుటి





**Abroad:**
**US $70**
*(Including packing and forwarding charges by Air Mail)*





**1311 పేజీల నాలుగు భాగాల సెట్ : వెల. రు. 558/- (పోస్టేజి ఉచితం)**

**Mode of Payment: M.O. / DD drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to :**
**1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044**
**Ph : 040 - 2707 1500**

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044




వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్. హైదరాబాద్ 500044


"BALA" Children's Illustrated Monthly







# బాల (1945-1959) విహంగ వీక్షణ సంపుటి

## ఈ బృహత్ సంపుటిలోని కొందరు అక్షర శిల్పులు

**న్యాయపతి రాఘవరావు (బాలన్నయ్య)    న్యాయపతి కామేశ్వరి (బాలక్కయ్య)**





బాపు
ముళ్ళపూడి వెంకటరమణ
ప్రభాకర్
అడపా రామకృష్ణారావు
జనమంచి రామకృష్ణ
చింతా దీక్షితులు
పేకేటి శివరాం
శ్రీవాత్సవ
శ్రీరంగం నారాయణబాబు
బుజ్జాయి
మంచాళ జగన్నాథరావు
నిట్టల శ్రీరామమూర్తి
నార్ల వెంకటేశ్వరరావు
పన్యాల
వెంకట పార్వతీశ కవులు
బి.వి.ఎస్. రామారావు
జి. రామకృష్ణారావు (మమ్ములు)
వేటూరి ప్రభాకర శాస్త్రి
కనుపర్తి వరలక్ష్మమ్మ
బాలాంత్రపు వెంకటరావు
గిడుగు వేంకట సీతాపతి
వేలూరి సహజానంద
అవసరాల రామకృష్ణారావు
బాలాంత్రపు రజనీకాంతరావు

మాస్టర్ కుందు
పింగళి పరశురామయ్య
తెన్నేటి సూరి
సాలూరు రాజేశ్వరరావు
ఉత్పల సత్యనారాయణాచార్య
మల్లంపల్లి సోమశేఖర శర్మ
కొండేపూడి వ్యాఘ్రేశ్వరరావు
(స్వామి చిత్రానంద)
బొడ్డుపల్లి పురుషోత్తము
నీలంరాజు మురళీధర్
కె. సభా
శిష్ట్లా ఉమామహేశ్వరరావ్
గిడుతూరి సూర్యం
ఊటుకూరి లక్ష్మీకాన్తమ్మ
సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జీ
'నానా' (వడ్డాది పాపయ్య)
సెట్టి ఈశ్వరరావు
పి. భానుమతీ రామకృష్ణ
క్రొవ్విడి రామం
నండూరి రామమోహనరావు
శ్రీశ్రీ
ఆరుద్ర
మహీధర నళినీమోహన్‌రావు
చామర్తి కనకయ్య

చెరువు ఆంజనేయ శాస్త్రి
పిళ్కా సుబ్బారావు
తాపీ ధర్మారావు
గోవిందరాజు రామకృష్ణారావు
వింజమూరి లక్ష్మి
గోపరాజు సమరం
పురాణపండ రాధాకృష్ణ
ఎస్. సదాశివ
మసూనా
వాకాటి పాండురంగరావ్
ఎస్. మునిసుందరం
గోటేటి శ్రీరామారావు
నాగభైరవ కోటేశ్వరరావు
వై.ఆర్. గాంధి
(వై. రాంబాబు & శాయి)
వెల్లటూరి పూర్ణానంద శర్మ
బాసాని సుదర్శన రెడ్డి
శిష్ట్లా జగన్నాథం
యద్దనపూడి సులోచనారాణి
నల్లా దత్తాత్రేయులు
'లతిక'
మునిమాణిక్యం
ఎం. శంకర్రావు (బాలి)
పెద్దాడ రుక్మిణి
బి.వి. సత్యమూర్తి









***1311 పేజీల నాలుగు భాగాల సెట్ :: వెల రు. 558/- (పోస్టేజి ఉచితం)***

**Abroad: US $70** *(Including packing and forwarding charges by Air Mail)*

**Mode of Payment: M.O./D.D. drawn in favour of "Vahini Book Trust" payable at "Hyderabad" and sent to : 1-9-286/3, Vidyanagar, Hyderabad - 500 044 Ph: 040-2707 1500**











